<u>పత్రికాప్రకటన</u> <u>కాకినాడ, జూలై 30, 2019.</u>

స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతీ ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరించడానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలక్ట ర్ డి.మురళీధర్ రెడ్డి రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.

మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో నిర్వహించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ లో కలక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కలక్టర్లకు, ఎస్.పీ.లకు ఫిర్యాదుల పరిష్కారం పై ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారని, వాటిని అనుసరించి స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలన్నారు. పోలీస్, సబ్ రిజిస్ట్రార్, తహశిల్దార్ కార్యాలయాలు అవినీతికి తావు లేకుండా ప్రజలకు ప్రాధాన్యతనిచ్చి వారి పనులు పరిష్కరించాలన్నారు. పింఛన్, రేషన్ కార్డులు, ఇళ్ళకు సంబంధించి మండల స్థాయి అధికారులకు నేరుగా ఫిర్యాదులు అందజేయాలని కలక్టర్ పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదులను వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని పరిష్కరించాలని కలక్టర్ సూచించారు. పేద వారి ఇళ్ళ మంజూరుకు ప్రభుత్వ భూముల గుర్తింపుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జాయింట్ కలక్టరే లక్ష్మీశ మాట్లాడుతూ తహశిల్దార్లు క్షేత్ర స్థాయిలో విఆర్ఓ, విఆర్ఏ స్థాయి నుండి కూడా పనులు చేయించాలని, బాధ్యతతో ప్రజలకు సేవ చేయాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అర్హులైన వారికి పథకాలు అందజేయడానికి కృషి చేయాలన్నారు. ఏ మండలం నుండి అర్జీలు ఎక్కవ వస్తే అక్కడ తహశిల్దార్ సక్రమంగా పని చేయడం లేదని తెలుస్తుందని, వారు వాటి పరిష్కారానికి ఎక్కువ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే వాటికి సర్వే చేసి సేకరించాలనీ ఎటువంటి అవకతవకలకు తావుండకూడదన్నారు. ప్రజలు తహశిల్దార్ కార్యాలయానికి భూ సమస్యలు, సర్టిఫికేట్ల కొరకు ఎంతో నమ్మకంతో వస్తారని, మానవతా ధృక్పధంతో వారికి సహాయం అందించాలన్నారు. ప్రతీ గ్రామంలో టీములు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములు ఎక్కడ వున్నప్పటికీ గుర్తించాలని, ఆక్రమణలు తొలగించి, ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. ప్రతి తహశిల్దార్ కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ ఖచ్చితంగా నిర్వహించాలని, ఎవరికైన అవగాహన లేకపోతే శిక్షణ ఇస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సబ్ కలక్టర్ మహేష్ కుమార్ రవిరాల , ట్రైనీ కలక్టర్ ప్రతిభారాణి, జేసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, ఆర్.డి.ఓలు, తహశిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ)